# RTE 2009 నాణ్యతపరమైన అంశాలు

- సెక్షన్ 4 ప్రకారం పిల్లలు వయస్సుకు తగ్గ తరగతిలో చేరవచ్చు. అయితే వీరు తమ తోటి పిల్లలతో సమానంగా ఉండడానికి అవసరమైన ప్రత్యేక శిక్షణ పొందే హక్కును కలిగియుంటారు.
- సెక్షన్ 8 (C), 9 (C) ప్రకారం బలహీనవర్గాలకు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న బృందాలకు చెందిన పిల్లలు ఏవిధమైన వివక్షతకు గురికాకుండా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎలిమెంటరీ విద్యను పూర్తి చేయాలి. నాణ్యమైన విద్యను పొందాలి.
- సెక్షన్ 8, 9లలో పేర్కొన్న విధంగా ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, అట్లే విద్యా క్యాలెండర్‌ను రూపొందించడం, మానిటరింగ్ చేయడం.

- సెక్షన్ 11 ప్రకారం 3 సంవత్సరాలు నిండిన పిల్లలు ప్రాథమిక విద్యకు సంసిద్ధం చేయడానికి పూర్వ ప్రాథమిక కేంద్రాలు ఏర్పరచి శిక్షణ ఇవ్వడం.
- సెక్షన్ 21 ప్రకారం పాఠశాల యాజమాన్య సంఘం బడి అభివృద్ధి ప్రణాళికను తయారుచేసి అమలుపరచడం, పాఠశాల పనితీరును పర్యవేక్షించే అధికారం కలిగి ఉండడం.
- సెక్షన్ 23 ప్రకారం ఉపాధ్యాయులుగా శిక్షణ పొందినవారే ఉపాధ్యాయులుగా పనిచేయడానికి అర్హులు.
- సెక్షన్ 24 ప్రకారం ఉపాధ్యాయులు బడికి సకాలంలో హాజరు కావాలి. నిర్ణీత సమయంలో సిలబస్ పూర్తి చేయాలి. పిల్లలు నేర్చుకునే సామర్థ్యాన్ని అంచనా వేయాలి. అదనపు తరగతులకు బోధన నిర్వహించాలి.

- సెక్షన్ 29 ప్రకారం విద్యా ప్రణాళికను, మూల్యాంకనా విధానాలను నిర్ధారించి అమలు జరిపేటప్పుడు కింది అంశాలు పరిగణలోకి తీసుకోవాలి.

(a) రాజ్యాంగంలో పొందుపరచిన విలువలకు అనుగుణంగా ఉండాలి.

(b) బాలల సర్వతోముఖాభివృద్ధి జరగాలి.

(c) బాలల జ్ఞానం, సామర్థ్యాలు, నైపుణ్యాలను పెంపొందించాలి.

(d) బాలల పూర్తి సామర్థ్యం మేరకు శారీరక, మానసిక శక్తులు అభివృద్ధి చెందాలి.

(e) పిల్లలను కేంద్రంగా చేసుకొని వారికి అనువైన విధానాల్లో కార్యక్రమాలు, పరిశోధన, కనుగొనటం ద్వారా నేర్చుకోవాలి.

(f) ఆచరణకు సాధ్యమైనంత వరకు బోధనా మాధ్యమం బాలల మాతృభాషగా ఉంటుంది.

(g) భయం, ఆందోళన వంటి వాటి నుంచి బాలలను విముక్తం చేసి వారు తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడంలో సహాయపడాలి.

(h) జ్ఞానాన్ని బాలలు అర్థం చేసుకున్న విధానం, దానిని అన్వయించే సామర్థ్యాలపై నిరంతర సమగ్ర మూల్యాంకనం నిర్వహించడం.

షెడ్యూల్‌లో తెలిపిన విధంగా ఉపాధ్యాయుల సంఖ్య, బడి పని దినాలు, పనిగంటలు, సౌకర్యాలు, సామాగ్రి ఉండాలి.

- చట్టం ప్రకారం సెక్షన్ 29లో తెలిపిన వివిధ అంశాలకు చెందిన భావనలను సమగ్రంగా అర్థం చేసుకోవాల్సి ఉంది. అట్లే మనకుండే అపోహలు కూడా తొలగించుకోవాల్సి ఉంది.
- సాధారణంగా జ్ఞానం అంటే సమాచారంగా భావిస్తూ ఉంటాం. NCF–2005, APSCF–2011 ప్రకారం జ్ఞానం, సమాచారం రెండూ ఒకటి కావు. గతానుభవాల ఆధారంగా తమ ఆలోచనలో నుండి ఉత్పత్తి అయ్యే కీలక భావన లేదా అవగాహన లేదా సూత్రం లేదా నియమం లేదా ఏదైనా ఒక వ్యవహార రూపం కావొచ్చు.
- సాధారణంగా నైపుణ్యాల గురించి ప్రస్తావించేటపుడు కండర నైపుణ్యాలు, వేగంగా చేయడం, తప్పులు లేకుండా చేయడం, కచ్చితంగా చేయడం వంటి వాటిపై దృష్టి పెడతాం. కాని నైపుణ్యాలు అనగా ఆలోచనతో కూడినవి. వీటిని జ్ఞానాత్మక నైపుణ్యాలని కూడా పేర్కొనవచ్చు.

- ప్రధానంగా పిల్లల్లో ప్రతిస్పందించే నైపుణ్యాలు (Reflection Skills) విశ్లేషించి వాస్తవాలు గ్రహించే నైపుణ్యాలు (Critical thinking Skills) బహుకోణాల్లో ఆలోచించే నైపుణ్యాల (Dialectical thinking Skills), సృజనాత్మకంగా ఆలోచించడం (Creative thinking Skills) వంటి వాటిని జ్ఞానాత్మక నైపుణ్యాలుగా భావిస్తారు.
- పిల్లలందరికీ ఇవి పుట్టుకతోనే ఉంటాయి. పోల్చడం, వర్గీకరించడం, ఊహించడం, కల్పన, సాధారణీకరించడం, వివరించడం, ప్రశ్నించడం, కారణాలు చెప్పడం వంటి నైపుణ్యాలు పిల్లలందరిలో సహజంగానే ఉంటాయి. వీటిని మరింత వ్యక్తపరచడానికి ఆయా సబ్జెక్టుల వారీగా ప్రయత్నించాలి.
- సామర్థ్యాల గురించి ఇప్పటికే అవగాహన ఉంది. అయితే RTE ప్రకారం ప్రతి విద్యార్థి తరగతి వారీగా, సబ్జెక్టుల వారీగా సాధించాల్సిన సామర్థ్యాలను రూపొందించారు. వీటి ఆధారంగాగానే 3, 6,7 తరగతుల నూతన పాఠ్యపుస్తకాలు తయారైనవి.

- బాలల "సర్వతోముఖాభివృద్ధి" అంటే సాధారణంగా పిల్లలు అభ్యసించే తెలుగు, గణితం, ఆంగ్లం, సైన్స్, సాంఘికం వంటి సబ్జెక్టులతో పాటు విలువలు, వైఖరులు, ప్రశంస, ఆరోగ్యం, పని, కళలు వంటివి అన్నీ కూడా విద్యా విషయక అంశాలుగా భావించాలి. వీటన్నింటిలో పిల్లలు అభివృద్ధి చెందేలా చేయాలి. అప్పుడే సర్వతోముఖాభివృద్ధి సాధించినట్లు.
- బోధనాభ్యసన ప్రక్రియలు శిశు కేంద్రంగా వారికి అనువైన విధానాల్లో కార్యక్రమాలు, పరిశోధన, కనుగొనడం ద్వారా ఉండాలని RTE పేర్కొంది. అంటే అర్థవంతంగా ఉండాలని, బట్టీ పద్ధతులను విడనాడాలని భావించాలి. ప్రస్తుతం అమలు జరుగుతున్న యాంత్రిక, అర్థరహిత బోధనా పద్ధతుల మూలంగా మారాలి.

# పని దినాలు - పని గంటలు

## ప్రాథమిక పాఠశాల (1st to Vth)

| | | |
|---|---|---|
| పని దినాలు | : | 200 రోజులు |
| పని గంటలు | : | 800 గం॥లు |
| వారానికి పని గంటలు | : | 45 గం॥లు |
| రోజుకు పని గంటలు | : | 7 1/2 గం॥లు |

# పని దినాలు – పని గంటలు

## ప్రాథమికోన్నత/ ఉన్నత పాఠశాలలు

| | | |
|---|---|---|
| పని దినాలు | : | 220 రోజులు |
| పని గంటలు | : | 1000 గం॥లు |
| వారానికి పని గంటలు | : | 45 గం॥లు |
| రోజుకు పని గంటలు | : | 7 1/2 గం॥లు |

# ప్రాథమిక పాఠశాల పనిచేయు వేళలు

| పీరియడ్ | కాలం |
|---|---|
| 1వ | 9.00 - 9.50 |
| 2వ | 9.50 - 10.35 |
| స్వల్ప విరామం | 10.35 - 10.45 |
| 3వ | 10.45 - 11.30 |
| 4వ | 11.30 - 12.15 |
| భోజన విరామం | 12.15 - 1.15 |
| 5వ | 1.15 - 2.05 |
| 6వ | 2.05 - 2.50 |
| స్వల్ప విరామం | 2.50 - 3.00 |
| 7వ | 3.00 - 3.45 |
| 8వ | 3.45 - 4.30 |

# ప్రాథమికోన్నత/ ఉన్నత పాఠశాల పనిచేయు వేళలు

| పీరియడ్ | కాలం |
|---|---|
| 1వ | 9.00 - 9.50 |
| 2వ | 9.50 - 10.35 |
| స్వల్ప విరామం | 10.35 - 10.45 |
| 3వ | 10.45 - 11.30 |
| 4వ | 11.30 - 12.15 |
| భోజన విరామం | 12.15 - 1.15 |
| 5వ | 1.15 - 2.05 |
| 6వ | 2.05 - 2.50 |
| స్వల్ప విరామం | 2.50 - 3.00 |
| 7వ | 3.00 - 3.45 |
| 8వ | 3.45 - 4.30 |

# PRIMARY LEVEL

## Subject wise allotted periods

| SUBJECT | PERIODS |
|---|---|
| TELUGU | 12 |
| MATHS | 12 |
| EVS | 6 |
| ENGLISH | 6 |
| PHYSICAL & HEALTH | 4 |
| ART & CRAFT | 2 |
| MUSIC & DANCE | 2 |
| ETHICS & VALUES | 2 |
| WORK EDUCATION | 2 |
| TOTAL | 48 (in a week) |

# UPPER PRIMARY LEVEL

## Subject wise allotted periods

| SUBJECT | PERIODS |
|---|---|
| TELUGU | 6 |
| HINDI | 6 |
| ENGLISH | 6 |
| MATHS | 8 |
| SCIENCE | 6 |
| SOCIAL | 6 |
| ART & CRAFT | 2 |
| DANCE & MUSIC | 1 |
| PHYSICAL & HEALTH | 2 |
| WORK EXPERIENCE | 1 |

# HIGH SCHOOL LEVEL

## Subject wise allotted periods

| SUBJECT | PERIODS |
|---|---|
| TELUGU | 6 |
| HINDI | 4 |
| ENGLISH | 6 |
| MATHS | 8 |
| PHY. SCIENCE | 4 |
| BIO. SCIENCE | 4 |
| SOCIAL | 6 |

# HIGH SCHOOL LEVEL
## Subject wise allotted periods

| | |
|---|---|
| ART & CRAFT | 2 |
| DANCE & MUSIC | 1 |
| PHYSICAL & HEALTH | 2 |
| WORK EXPERIENCE | 1 |
| ETHICS & VALUES | 2 |
| COMPUTER | 2 |
| TOTAL | 48 (in a week) |

# ఆర్.టి.ఇ అమలు, సవాళ్ళు

- వయస్సుకు తగ్గ తరగతిలో చేరిన పిల్లలకు ఇతర పిల్లలతో సమానంగా గుణాత్మక విద్యను పొందే ఏర్పాట్లు సాధారణ పాఠశాలల్లో లేకపోవడం.

- ఇందుకు అనువైన సామాగ్రి కాని, వాచకాలు కాని పిల్లలకు అందుబాటులో లేవు.

- పాఠశాలల్లో బలహీనవర్గాలకు చెందిన, ప్రతికూల పరిస్థితులకు చెందిన పిల్లలు ఇప్పటికీ కూడా వివక్షతను ఎదుర్కొంటున్నారు.

- శారీరక దండన, మానసికంగా శిక్షించడం పాఠశాలల్లో కొనసాగుతున్నది.

- పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలు పూర్తిస్థాయిలో పాఠశాలకు అనుబంధంగా పనిచేయడం లేదు. వీటిలో విద్యా సంసిద్ధత లేదా పాఠశాల సంసిద్ధత కార్యక్రమాలు నిర్వహణ నామమాత్రంగా ఉన్నాయి.

- పాఠశాలల్లో పాఠశాల అభివృద్ధి ప్రణాళికలు కాగితాలకే పరిమితమవుతున్నవి. ఇవి స్థానిక అవసరాలను, ప్రత్యేకతలను ప్రతిబింబించడం లేదు.

- ఇప్పటికీ ప్రైవేటు పాఠశాలల్లో శిక్షణ పొందని ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరందరికి శిక్షణ కల్పించడం ప్రభుత్వానికి తలకు మించిన భారమే. ఇందుకోసం ప్రత్యేకంగా డిప్లొమా కోర్సులు రూపొందించాల్సిన అవసరం ఉంది.

- ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి దూరం చేయడంలో వైఫల్యాలు ఉన్నవి. కార్యాలయాల్లో, శిక్షణల పేర్లతో, మానిటరింగ్ పేర్లతో పాఠశాలల నుండి దూరమవుతున్నారు.

- కొంతమంది ఉపాధ్యాయులు ఇప్పటికీ ట్యూషన్లు, ట్యుటోరియళ్లు నిర్వహిస్తున్నారు. పాఠశాలల్లో విద్యలో వెనుకబడిన పిల్లలకు కనీస సామర్థ్యాలు సాధింపజేయడానికి అవసరమైన ప్రత్యేక తరగతులను నిర్వహించడం లేదు.

- పాఠశాలల్లో పిల్లల ప్రగతి గురించి తల్లిదండ్రుల సమావేశాలు నామమాత్రంగా జరుగుతున్నాయి. పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలపైన అరకొర అవగాహన మాత్రమే ఉన్నది.

- ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు అభాసుపాలు అవుతున్నాయి. కరదీపికలు, వాచకాలు సామాగ్రి వంటివి లేకుండానే తూతూ మంత్రంగా శిక్షణలు నిర్వహిస్తున్నారు. వీటిని పర్యవేక్షించే వారు లేరు.

- సెక్షన్ 29లో తెలిపిన విధంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించబడడం లేదు. పిల్లలకు స్వేచ్ఛగా పాల్గొనే, ప్రశ్నించే వాతావరణం అగుపించడం లేదు. ఇప్పటికీ యాంత్రికమైన బోధనా పద్ధతులే కొనసాగుతున్నాయి.

- నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలు క్షేత్రస్థాయిలో గందరగోళంగా మారింది. సబ్జెక్టు వారీగా సాధించాల్సిన విద్యా ప్రమాణాలను నిర్ధారించి పాఠ్యపుస్తకాలు రూపొందించినా కూడా వీటికి అనుగుణంగా ప్రశ్నల స్వభావం కాని, ప్రశ్నాపత్రాలు కాని రూపొందించడం లేదు.

- ఉపాధ్యాయులే సొంతంగా ప్రశ్నాపత్రాలు రూపొందించుకొని పరీక్షలు నిర్వహించాలి. ఇందుకు విరుద్ధంగా రాష్ట్రస్థాయి నుండే ప్రశ్నాపత్రాలు సరఫరా కావడమనేది కొనసాగుతుంది.

- ఇప్పటికీ కూడా ప్రభుత్వం నుండి ఫార్మేటివ్, సమ్మేటివ్ మూల్యాంకనాల గురించి స్పష్టమైన ఆదేశాలు, విధి విధానాలు క్షేత్రస్థాయికి చేరలేదు. ఆర్.వి.ఎం. ఒక రకంగా శిక్షణల్లో మరో రకంగా సూచనలు వెళ్ళాయి. ఇవి ఉపాధ్యాయులను తీవ్ర గందరగోళాన్ని సృష్టించాయి.

- పనిగంటలు, పనివేళల గురించి స్పష్టమైన అవగాహన కొరవడింది.

- పిల్లలందరూ బోధనాభ్యసన ప్రక్రియల్లో పాల్గొనాలి. ఇందుకు అనువైన విధంగా పద్ధతులు ఉండాలి. పిల్లలు స్థాయి లేకపోవడం వల్ల, అనువైన బోధనా పద్ధతులు వినియోగించకపోవడం వల్ల, ఉపాధ్యాయులు పిల్లలపైన వ్యక్తిగత శ్రద్ధ చూపకపోవడం వల్ల పిల్లలు బోధనాభ్యసన ప్రక్రియలలో పూర్తిస్థాయిలో పాల్గొనడం లేదు.

- పాఠశాలల మానిటరింగ్ పాఠశాల యాజమాన్య కమిటీలు నిర్వహించాలి. ఇప్పటికీ దీనిపై వీరికి అవగాహన లేదు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టడం లేదు.

# Thank You